వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

పెద్దిరెడ్డి పట్టుబిగిస్తున్నారా..!

◆ నియోజకవర్గాల్లో మార్పులు,చేర్పులపై దృష్టి

◆ ఇప్పటికే హిందూపురంలో మార్పు ◆ కదిరిపైనా అదే ఊహాగానాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ బాధ్యులుగానున్న విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ అంశాలపై పట్టు బిగిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఆయన మార్కు స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని మార్పులను ఇప్పటికే చేశారుకూడా. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరిన్ని మార్పులు తీసుకొచ్చే దిశగా పావులు కదుపుతున్నట్టు కనిపిస్తోంది. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్కొక్కటికీ సరిదిద్దే చర్యలు చేపట్టారు. ప్రారంభంలో ఆయన నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేపట్టారు. ఈ సమీక్షల్లో నేతలతో ముఖాముఖిగా చర్చించారు. ఆయా నియోజకవర్గాల్లో నేతల పనితీరుపైనా ఆరా తీశారు. ఈ సందర్భంగా పార్టీ విజయానికి అందరూ కట్టుబడి పని చేయాల్సిందేనని సూచించారు. లేకుంటే చర్యలు తప్పవన్న హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం కొంత మందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాతి క్రమంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. మొట్టమొదటి హిందూపురం నియోజకవర్గంలో ఇన్‌ఛార్జిని మార్చారు. 2019 ఎన్నికల నుంచి ఇన్‌ఛార్జిగా ఉన్న మహమ్మద్ ఇక్బాల్‌ను అక్కడి నుంచి తప్పించారు. దీపికాను నియజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమించారు. ఆమెకు నాయకుల మధ్య కూడా కొంత తేడాలొచ్చాయి. వీటిని సరిదిద్దేందుకు నేరుగా ఆయనే రంగంలోకి దిగి అసమ్మతినేతలతో మాట్లాడి సర్దుబాటు చేసే దిశగా చర్యలు చేపట్టారు. టిడిపి ఆవిర్భావం నుంచి కంచుకోటగానున్న హిందూపురంలో వచ్చే ఎన్నికల్లో దెబ్బకొట్టేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. ఆ తురువాతి వంతుగా కదిరి నియోజకవర్గంపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా సిద్ధారెడ్డి ఉన్నారు. ఈసారి ఆయన కాకుండా మైనార్టీ అభ్యర్థిని అక్కడి నుంచి బరిలో దింపే ఆలోచనలోనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు ఇస్మాయల్, మక్బుల్ అన్న పేర్లు వినిపిస్తున్నాయి. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా ఉండటంతో ఇప్పటికిప్పుడు ప్రకటించకపోవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో సత్యసాయి జిల్లాలోనూ, అనంతపురం జిల్లాలోనూ కొత్త వారికై రెండు, మూడు పేర్లను పరిశీలనలో పెట్టుకుని సర్వే టీమ్‌ల ద్వారానూ ఆరా తీసే పనిలోనున్నట్టు తెలుస్తోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఆయనతో నేరుగా కలసి తమతమ విజ్ఞాపనలను తెలిస్తుండటంతో నియోజకవర్గ నేతల్లో కొందరికి గుబులు రేపుతోంది. ఆయన నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయోనన్న ఆందోళన సైతం నెలకొంది. ఇప్పటికే అనంతపురం జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో నేతలకు అభ్యంతరాలున్నప్పటికీ ఆయన ద్వారా కొన్ని పనులు జరిగిపోతుండటం చూసి విస్మయంలోనూ ఉన్నారు. తాము కాదన్న వాటిని కూడా ఆయన చేయించేస్తే తమ పరిస్థితి ఏమిటన్న అసంతృప్తిని సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్టు ప్రచారం సాగుతోంది. అయితే అధిష్టానం వద్ద ఆయనుకున్న పలుకుబడిని చూసి బాహాటంగా చెప్పలేక మౌనంగా ఉండిపోతుండటం గమనార్హం. ఏది ఏమైన వచ్చే ఎన్నికల సమయానికి ఆయన ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాలపై పూర్తి స్థాయి పట్టుబిగించే సూచనలు కనిపిస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణలో భాగస్వాములవుదాం

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగస్వామ్యం కావాలని జిల్లా వైద్యాధికారులు, సిబ్బందికి కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. శనివారం నాడు కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ స్పెషలిస్ట్ డాక్టర్ల బందంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్‌వి.కృష్ణారెడ్డి, టిసిహెచ్‌ఎస్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐఎన్ఎ డాక్టర్ల బందం స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ఈనెల 30 నుంచి అమలు కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో వైద్య కళాశాల కొరత ఉన్నందువల్ల ఐఎన్ఎ సహకారాలు వైద్య సేవలు అందించాలని కోరారు. ఇంటింటి సర్వే అనంతరం ప్రణాళిక బద్ధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెల్త్ క్యాంపులలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. అర్బన్ హెల్త్ కేంద్రాలలో 64 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, 72 రకాల మందులను ఉచితంగా అందజేస్తారని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న 1.18 లక్షల మందిని గుర్తించడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య నిపుణులు పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం ఐఎన్ఎ స్పెషలిస్టు డాక్టర్ల బందం దీనిపై స్పందిస్తూ తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి బత్తలపల్లి హాస్పిటల్ మేనేజర్ పవన్ కుమార్, సత్యసాయి హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ భరత్, ఐఎన్ఎ ప్రతినిధులు డాక్టర్ ప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి, సుప్రవీణ్, డాక్టర్ సౌకత్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి మోసం

మంత్రులు, ఎమ్మెల్యేలకు సంపాదనపైనే ధ్యాస

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెఎ.పాల్ తెలిపారు. శనివారం నాడు పుట్టపర్తికి విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సి ఉన్నా, ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి మోసం చేసిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేందుకు మోడీ కుట్ర చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోవడిన ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి అక్రమ సంపాదనపేనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ అవినీతికి పాల్పడ్డారని వీటన్నింటిపై విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో రూ.5 లక్షల కోట్లు అప్పు చేశారని, జగన్మోహన్ రెడ్డి మరో రూ.ఐదు లక్షల కోట్ల అప్పు చేశారని చెప్పారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డిలు ప్రధాని మోడీ చేతిలో కీలుబొమ్మల్లా మారారని ఎద్దేవా చేశారు. ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ ఉచితంగా వైద్యం, విద్యను అందిస్తానని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. పుట్టపర్తి శ్రీసత్యసాయి ట్రస్ట్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు బాగున్నాయన్నారు. లక్షలాది మందికి తాగునీరు, విద్య, వైద్యం సౌకర్యాలు అందించడం సాధారణ విషయం కాదన్నారు. ప్రపంచ దేశాల్లో తనకున్న పరిచయాల ద్వారా సత్యసాయి ట్రస్టుకు మరిన్ని నిధులు తెప్పించి అభివద్ధికి సహకరిస్తానని చెప్పారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ తిప్పేస్వామి

మడకశిర : తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొన్నారు. ఆయన బ్రహ్మోత్సవాలను పర్యవేక్షిస్తూ భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని, పాలకమండలి సభ్యులను కలిశారు. శ్రీవారికి సేవ చేసే భాగ్యం కల్పించిన సిఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందం కలిగించిందన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కదిరి టౌన్

సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వివరాలు.. గాండ్లపెంట మండల సింగిల్‌విండో ప్రెసిడెంట్ ఎస్‌పి హైదర్‌వలి కుమారుడు మహమ్మద్ రఫీ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుంబానికి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే రఫీ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ హైదర్ వలి, ఎస్‌ఎండి ఇస్మాయిల్, న్యాయవాది మహమ్మద్ ఫైజుల్లా, నల్లచెరువు మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించుకోకుంటే పట్టా రద్దు

బత్తలపల్లి : 'జగనన్న లేఔట్ల'లో పట్టాలు పొంది ఇళ్లు నిర్మించుకోని లబ్ధిదారుల పట్టాను రద్దు చేస్తామని ఎంపిడిఒ సౌజన్యకుమారి హెచ్చరించారు. ఆమె శనివారం స్థానిక జగనన్న లేఔట్లు, ఆంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారున. జగనన్న లేఔట్‌లో పర్యటించి ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. కొందరు నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఎందుకు నిర్మించుకోలేదో వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ప్రతి లబ్ధిదారుడు ఇంటి ముందు ఇంకుడు గుంత తీసుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మిం చుకోవాలని సూచించారు. కొందరు జాబ్‌కార్డు రాలేదని ఆమె దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని ఎపిఒ ఆదెప్ప ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోపాల్, కార్యదర్శులు ఈశ్వరయ్య, ఆశోకుమార్,ఇసి నాగార్జున, పాల్గొన్నారు.

వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్న ఎంపిపి భువనేశ్వర్‌రెడ్డి

వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-బత్తలపల్లి

తాడిమర్రి ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి షెడ్యూల్ కులాల వారికి వంద శాతం సబ్సిడీతో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఎంపిపి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న జిల్లాకు చెందిన 1,772 మంది షెడ్యూల్డ్ కులాల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (పిఎంజెఎవై) పథకం కింద విత్తనాలు, డ్రమ్ములు, లింగాకర్షక బుట్టలు, టార్పాలిన్లు, తదితర రూ. 10 వేలు విలువ చేసే ఉపకరణాలను వంద శాతం రాయితీతో పంపిణీ చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్(ఎస్‌పి కార్పొరేషన్) ద్వారా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 101 మంది రైతులకు, అందులో తాడిమర్రి మండలంలో 68 రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం సందర్శన

ప్రజాశక్తి-తనకల్లు

మండల పరిధిలోని కొక్కంటి సచివాలయాన్ని శనివారం ఎమ్మెల్యేల పివి సిద్ధారెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. అభివృద్ధి పనులు ఏ స్థాయిలో ఉన్నాయి, సంక్షేమ పథకాలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గృహ సారథుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి, సచివాలయ కన్వీనర్లతో చర్చించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట కొక్కంటి శ్రీనివాసులునాయుడు, హేమశేఖర్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గోరంట్ల

విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం సూచించారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్)ను దేశవ్యాప్తంగా ప్రారంభించిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం, అక్షరాస్యత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయలు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఎన్ ఎస్‌ఎస్ పిఒలు ఆజాద్, రఘునాథ్‌రెడ్డి, అధ్యాపక బృందం కవితా నాగేంద్ర, రవి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

చిన్న వయసులో పెద్దమనసు

కిడ్డీ బ్యాంకు డబ్బు అందజేస్తున్న విద్యార్థులు

గుడిబండ : మండల పరిధిలోని దాసరపల్లి గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి తిమ్మరాజు, దీపిక దంపతుల ఒక్కగా నొక్క కుమారుడు మనోహర్ స్థానిక రవీంద్ర భారతి ప్రయివేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల బాలుడికి మెదుడు సంబంధిత వ్యాధి సోకడంతో బెంగళూరులోని ఎమ్మెస్ రామయ్య ఆసుపత్రిలో ఐసియూలో దాదాపు నెల రోజుల నుంచి చికిత్స పొందుతున్నాడు. మనోహర్ వైద్య ఖర్చులకు స్నేహితులు ముకుందరాజ్, యోగసాయి కిడ్డీ బ్యాంకు(హుండీ)లో దాచిన రూ. 2,468 బాలుడి తల్లిదండ్రులకు అందజేసి ఉదార స్వభావం చాటారు. చిన్న వయసులోనే విద్యార్థులకు ఇలాంటి ఆలోచన రావడం పట్ల పాఠశాల యాజమాన్యం వారికి అభినందించింది. ఇంకా 3, 4 నెలల పాటు బాలునికి వైద్యం అందించాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పినట్లు మనోహర్ తల్లిదండ్రులు తెలిపారు.

నేడు 'పురం'లో వినాయక నిమజ్జనం

◆ కోనేరు వద్ద ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్ శాఖ ◆ భారీ బందోబస్తు ఏర్పాటు

ప్రజాశక్తి-హిందూపురం

కోనేరు వద్ద ఏర్పాట్లను పరిశీలన చేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి దీపిక, ఛైర్‌పర్సన్ ఇంద్రజ తదితరులు

హిందూపురంలో ఏడు రోజుల పాటు వినాయక ప్రతిమలను ప్రతిష్టించి, ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. పట్టణ వ్యాప్తంగా 200 వరకు విగ్రహాలను ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అన్ని విగ్రహాలను పట్టణ పుర వీధుల గుండా పెద్ద ఎత్తున శోభయాత్రను నిర్వహించి, గుడ్డం కోనేరు వద్ద ఆదివారం నాడు నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనంకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మున్సిపల్ శాఖ తరఫున ఇప్పటికే పూర్తి చేశారు. శనివారం నాడు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి వైసిపి ఇన్‌ఛార్జి దీపిక, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజలు కోనేరు వద్ద పరిశీలన చేశారు. పోలీసులు సూచించిన రూట్ మ్యాప్ ప్రకారంగా వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. దీంతో పాటు నిమజ్జనం జరిగే కోనేరు వద్ద మున్సిపల్ శాఖ తరఫున తగిన సిబ్బందిని, క్రేన్‌లను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. దీంతో పాటు నిమజ్జనం తిలకించడానికి వచ్చే భక్తులకు సైతం తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ శాఖ వారు పట్టణంలో ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సిఐలకు సూచించారు.

భారీ బందోబస్తు

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని హిందూపురంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ, హిందూపురం డిఎస్‌పిల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి వన్‌టౌన్ స్టేషన్‌లో వినాయక మంటపాల నిర్వహకులతో పాటు సర్వమత పెద్దలతో శాంతి సంఘాలతో సమావేశం నిర్వహించారు. దీంతో పాటు గుడ్డం కోనేరు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన పరిశీలించారు. బందోబస్తు కార్యక్రమంలో ఆరు మంది డీఎస్పీలు, 20 మంది సీఐలతో పాటు ఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోమ్ గార్డు, ఏఆర్ సిబ్బంది, వంద మంది స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బందితో పాటు రెండు వజ్రవాహనాలతో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. నిమజ్జనం ముగిసే వరకు పట్టణంలో లోడింగ్, అన్ లోడింగ్ చేయరాదన్నారు. కోట్నూరు, ఆటోనగర్, సేవా మందిరం, శ్రీకంఠపురం వైపు నుండి భారీ వాహనాలను అనుమతించడం లేదు. పరిగి వైపు నుంచి వచ్చే వాహనాలు శిరా హైవే మీదుగా, కోట్నూరు వైపు నుంచి వచ్చే వాహనాలు పాలసముద్రం వైపు, శ్రీకంఠపురం నుంచి వచ్చే వాహనాలు చోళసముద్రం వైపు నుంచి మళ్లించారు.

అన్ని సౌకర్యాలు కల్పించండి

అధికారులకు సూచించిన ఇన్‌చార్జ్ దీపిక

వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని గుడ్డం కోనేరు వద్ద భక్తులకు అవసనమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక అధికారులకు సూచించారు. శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ ప్రమోద్ కుమార్, తహసీల్దార్ స్వర్ణలత, పట్టణ సిఐలతో పాటు ఇతర అధికారులతో కలిసి కోనేరును ఆమె పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నిమజ్జనం కోసం వచ్చే వారితో పాటు తిలకించడానికి వస్తున్న భక్తులకు ఎక్కడ ఎటువంటి అసౌకర్యం లేకుండా చూపడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు షాజియా, రోషన్ ఆలీ, గిరి, వైసిపి నాయకులతో పాటు సిఐలు శ్రీనివాసులు, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు దుర్మార్గం

ప్రజాశక్తి-హిందూపురం

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిని ఇస్తున్న ఐక్య వేదిక నాయకులు

వివిధ రకాల ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలను మోపి సామాన్య ప్రజానీకం నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమానికి సన్నద్ధం అవుతామని రాజకీయ ఐక్య వేదిక నాయకులు తెలిపారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు, విద్యుత్ ఛార్జీలు పెంపు, సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీలు పెంపు సరైనది కాదని వీటికి నిరసిస్తూ శనివారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా పెంచిన ఛార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నాయకులు ప్రభుత్వానికి హెచ్చరించించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందన్నారు. ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్లాబులు కుదించటంతో విద్యుత్ వినియోగదారులపై విపరీతమైన భారాలు పడుతున్నాయన్నారు. ఒక పక్క పెరిగిన విద్యుత్ ఛార్జీలతో సతమతం అవుతుంటే ఇళ్లకు, షాపులకు ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రతి కనెక్షన్‌కు రూ.13 వేలు భారం వినియోదారులపై పడుతుందన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలవల్ల లఘు, కుటీర పరిశ్రమలు మూతపడుతున్నాయని పేర్కొన్నారు. జోన్ల కింద విభజించి ఒక్కొక్కరికి ఒక్కో రేటు వసూలు చేయడానికి రంగం సిద్ధం చేయడం దారుణమని అన్నారు. వీటిని తక్షణమే ఉపసంహరించకపోతే ప్రభుత్వానికి రానున్న కాలంలో ప్రజలను ఏకంచేసి తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్యామ్ కిరణ్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, గ్రేటర్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు ఏ శ్రీనివాసులు, ఎంఐఎం పార్టీ నాయకులు మున్న, ఎంఎస్ఎఫ్ రవికుమార్, వివిధ పార్టీల నాయకులు కలీం, హరి, హనుమంతరాయుడు, ఉమర్, ఫైరోజ్, నూరుల్లా, ఆలీ, దాదు, తిమ్మక్క, కష్ణవేణి, రామాంజినేయులు, రవి, ఈశ్వరయ్య, హరిష్ పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-హిందూపురం

దళిత ఉద్యోగ కార్మిక సంఘాలు ఐక్యంగా ఈ నెల 29న విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టిన మహా ధర్నాలో పెద్ద ఎత్తున అందరు పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ పిలుపునిచ్చారు. శనివారం మహాధర్నాకు సంబంధించి గోడ పత్రికలను పట్టణంలోని పెన్షనర్స్ భవన్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కుల వివక్ష అనేక రూపాల్లో విలయతాండవం చేస్తోందన్నారు. దళితుల చట్టాలను నీరుగార్చే పద్ధతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. దళితులు, దళిత సంఘాలు ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉద్యమించి దళిత చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను అమలు చేయాలన్నారు. డప్పు కళాకారులకు చర్మకారులకు రూ.5వేలు పింఛను ఇవ్వాలని, శ్మశానంలో పనిచేసే కాటికాపర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి డిమాండ్లతో ఈ నెల 29వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, హిందూపురం మండల కార్యదర్శి మధు, వెంకటేశ్వర్లు, కష్ణ, కొట్నూర్ కిష్టప్ప, ఎస్సీ సెల్ హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజను సన్మానిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ నిర్వహకులు

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. శనివారం పట్టణంలోని రోటరీక్లబ్‌లో ఇన్నర్ వీల్ జిల్లా క్లబ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఛైర్‌పర్సన్ ఇంద్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రభుత్వం మహిళలకు పూర్తి స్థాయిలో చేయుతను ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న బాలిక విద్యకోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 ఛైర్మన్ సుమిత్రా రాజేష్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.భువనేశ్వరి, సెక్రటరీ ఎంకె.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఒపిఎస్‌ను మాత్రమే అంగీకరిస్తాం : ఫ్యాప్టో

పెనుకొండలో తహశీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులు

హిందూపురంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

హిందూపురం : జిపిఎస్ విధానం ఆమోదయోగ్యం కాదని, ఒపిఎస్‌ను మాత్రమే అంగీకరిస్తామని ఫ్యాప్టో నాయకులు అంజనమూర్తి స్పష్టం చేశారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం 'సిపిఎస్ రద్దు.. జిపిఎస్ వద్దు.. ఒపిఎస్ ముద్దు' నినాదంతో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగభద్రత కల్పించే ఓపిఎస్ విధానం తప్ప మరే విధానాన్ని ఉపాధ్యాయులు ఆమోదించరని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం కలిగించే జీపీఎస్ విధానాన్ని బలవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాగవర్ధన్, జనార్దన, గోపాల్ నాయక్, రవి శేఖర్, రాందాస్ నాయక్, నారాయణ స్వామి, నారాయణస్వామి, నాగరాజు, అంజినేయులు, ప్రభాకర్, వెంకట రమణప్ప, రవి, వెంకటేష్ నాయక్, గంగిరెడ్డి, రవీంద్ర, ప్రేమ్ కుమార్, రాము, మహిళా ఉపాధ్యాయునులు శాంతి, ఫరీదా, రామ తులసి, రాజేశ్వరి, గాయత్రి, శారద పాల్గొన్నారు.

పెనుకొండ : సామాజిక భద్రత లేని జిపిఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో ఆమోదించడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమేనని పెనుకొండ డివిజన్ ఫ్యాప్టో నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి తహశీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఫ్యాప్టో ఛైర్మన్, కో ఛైర్మన్లు కోడూరు శ్రీనివాసులు, ఎం.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.ప్రభాకర్, రఘునాథ్ రావు, రమేష్, జబ్బార్ నాగరాజు, రవీంద్రనాథ్, ఉపేంద్ర, వెంకటరమణ నాయక్, గోపాల్, సోమశేఖర్, రంగేష్, కేశప్ప, పాల్గొన్నారు.

మడకశిర : రాష్ట్ర ప్రభుత్వం ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరుతూ శనివారం ఉపాధ్యాయ సంఘం నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ హామీని నెరవేర్చకుండా జిపిఎస్‌ను బలవంతంగా అమలుచేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కోశాధికారి టి.ఆదినారాయణ, తిప్పేస్వామి, రమేష్‌నాయక్, రామాంజనేయులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

25న 'చలో కలెక్టరేట్'

మడకశిర : జిపిఎస్‌ను వ్యతిరేకస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పాపసాని పల్లి జడ్పీ హైస్కూల్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిఎం జగన్ హామీని నెరవేర్చ కుండా సిపిఎస్‌ను రద్దు చేసి అంతకన్నా అన్యాయమైన జిపిఎస్‌ను తేవడాన్ని వ్యతిరేకిస్తూ చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చామని అందులో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, కార్యవర్గ సభ్యులు ఒబుళక్రిష్ణ, వెంకటేష్, సురేష్, మధు, నాగరాజు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఒపిఎస్ స్థానంలో తీసుకొచ్చిన జిపిఎస్‌ను వ్యతిరేకంగా 'జిపిఎస్ రద్దు.. ఒపిఎస్ ముద్దు' అంటూ ఉద్యోగ ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి త్రిమూర్తి, రాజశేఖర్, రామ్మోహన్ (ఎస్‌టియు), రవినాయక్, డి.శ్రీనివాసులు (యుటిఎఫ్), జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహేర్ వలి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

అమరాపురం : మండల పరిధిలోని ఆలదపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ఒ రవితేజ, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

మడకశిర : మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో వైసిపికి చెందిన రామన్న, వెంకటేశులు, పాపన్న, తిమ్మన్న, నాగరాజు, రామాంజి, భీమన్న, బీరప్ప, మరుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శనివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి, చందకచర్ల పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలను ప్రోత్సహించడం అభినందనీయం

హిందూపురం : వినాయక చవితి ఉత్సవాలను పురష్కరించుకుని యువకులు కలిసి మహిళలకు, బాలికలకు వివిధ పోటీలను నిర్వహించి వారిని అభినందించడం అభినందనీయ మని ఎల్ఆర్‌జి పాఠశాల హెచ్ఎం ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాత్రి రూరల్ మండలం కిరికెర బసవన పల్లిలో విద్యాగణపతి ఆవరణంలో ఆ ప్రాంత బాలికలకు, మహిళకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అందరు ఎంతో ఉత్సహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ఇందులో ముగ్గరిని ఎంపిక చేసి వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆ ప్రాంత యువకులు, విద్యా గణపతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, బాలికలు

జిల్లా రగ్బీ అండర్-18 బాల, బాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-18 బాల, బాలికల జిల్లా జట్లను శనివారం ఎంపిక చేశారు. పోలీస్ గ్రౌండ్‌లో రిటైర్డ్ పీడీ ముస్తఫా కమల్ బాషా, పీఈటీ రూప, పీడీ లక్ష్మీ, సందీప్, ఉదయ్యుమార్‌ల సమక్షంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో జట్ల ఎంపికను చేపట్టారు. అండర్-18 బాలికల జట్టులో లోహిత, జయశ్రీ, సాయి హనీషా, అర్చన, వీణ, ప్రియమణి, ఆర్థిక, రైచల్, చందన, గాయత్రి, చంద్రిక, గౌతమి, అండర్-18 బాలుర జట్టులో విజయ్, మారుతి, మనోజ్, హర్షవర్ధన్, వర్షిత్, రాఘవేంద్ర, సూర్యనారాయణ, నందీష్, అభినయ్, సాయి కుమార్ నాయక్, సుందర్బాబు, ఎస్.అశోక్, హెచ్, అశోక్, మహేష్‌లను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు అక్టోబర్ 1, 2 తేదీల్లో కర్నూల్‌లోని ఆదర్శ పాఠశాల క్రీడామైదానంలో జరిగే 9వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, యాసిన్ మాలిక్‌లు తెలిపారు. ఎంపికల్లో రెఫరీ విష్ణువర్ధన్, మాజీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి చిన్నపల్లి సమీపంలోని త్రిపుల్ ఎస్ పాఠశాల ను శనివారం ఎంఇఒ ప్రసాద్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, అసైన్మెంట్లను పరిశీలించారు. అనంతరం సాయి దీప్తి పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు తక్కువగా ఉండటం గమనించి సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఫీజు స్ట్రక్చర్, రికగ్నైజ్డ్ కాపీలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. గుట్ట స్కూల్ సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రా నికి వెళ్లి బాలింతలు, గర్భిణు లు, చిన్నారుల వివరాలను కార్యకర్త సాయికళను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సక్రమంగా సంపూర్ణ ఆహారం అందించాలని ఆయా, అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. పిల్లలను ఇళ్లకు చేర్చేంత వరకూ మీరే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

జాబ్ మేళాలో ఆరుగురికి ఉద్యోగాలు

పెనుకొండ : పట్టణంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో శనివారం బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు 28 మంది హాజరవగా ఆరుగురు ఎంపకయ్యారు. వారికి ప్రిన్సిపల్ డా. ఆదిశేషారెడ్డి, ఎఒ కేశవయ్య, కంపెనీ కోఆర్డినేటర్ బాబాఫకృద్దీన్ నియామక పత్రాలు అందజేశారు.

విద్యా సామగ్రి పంపిణీ

పుట్టపర్తి రూరల్ : యుఎస్ఎలో నివాసం ఉంటున్న కమల, లలిత, జవహర్‌లాల్ సహకారంతో శనివారం మండల పరిధిలో ని బత్తలపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ విద్యార్థులకు శ్రీవాణి బ్లూ సమ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్య సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ ఛైర్‌పర్సన్ శ్రీవాణి మాట్లాడుతూ సత్యసాయి సేవలో పాలుపంచుకునేందుకు పేద విద్యార్థులు, ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌవర మర్యాదలతో వ్యవహరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీవారి శ్రీనివాస్ ఏచూరి, అంజలి, గీత, శ్రీనివాసులు, హెచ్ఎం లక్ష్మీపతి, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణకు దాతలు ముందుకురావాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

పట్టణంలోని 300 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టామని దాతలు ముందుకురావాలని ఆలయ కమిటీ అధ్యక్షురాలు జయశ్రీ, కార్యదర్శి నరేంద్రరెడ్డి, గౌరవాధ్య క్షులు గడ్డం పార్థసారథి కోరారు. పట్టణంలోని జయశ్రీ నివాసంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆలయ నిర్మాణంలో విధి, విధానాలు, సహాయ, సహకారాలపై చర్చించారు. జయశ్రీ మాట్లాడుతూ గ్రీన్ కో కంపెనీ ఛైర్‌పర్సన్ స్వాతి ఆలయానిని 2 కంటైనర్లను విరాళంగా ఇచ్చారని తెలిపారు. దాతల సహాయ, సహకారాలు ఎంతో అవసరమని, అందుకే వర్కింగ్ కమిటీలో కొత్తవారికి అవకాశం ఇస్తున్నామని, సేవ చేయాలనే తపన ఉన్నవారు చేరవచ్చన్నారు. సమాచారం కోసం 88976 91499, 90599 90925 నంబర్లలో సంప్రదించాల న్నారు. సమావేశంలో ఆలయ కోశాధికారి కలవల మురళీధర్, ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు, అజంతా కృష్ణ, సహ కార్యదర్శులు సోమశేఖర్, జయప్రకాష్, వర్కింగ్ కమిటీ కార్యదర్శి అంబటి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు, పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-కదిరి అర్బన్

పట్టణంలోని రెడ్స్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.జయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె కార్మికులకు వారి హక్కులు, పథకాలు గురించి వివరించారు. బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ గురించి వివరించారు. సదస్సులో స్థానిక లేబర్ ఆఫీసర్ జహీరుద్దీన్, సరస్వతి, స్థానిక రెడ్స్ వ్యవస్థాపకులు భానుజా, న్యాయవాది నరసింహులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

గుడిబండ : గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ పద్మావతి తెలిపారు. బల్లేకట్ట మినీ కార్యకర్త(ఒసి), అమరాపురం మండలం పేలుబండలో ఆయా (ఒసి), అమరాపురం-4వ సెంటర్లో ఆయా (ఎస్సీ)లకు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 29లోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కదిరి టౌన్ : కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయ పోస్టులకు ఈ నెల 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ రాధిక సూచించారు. కదిరి అర్బన్ గజ్జలరెడ్డిపల్లి (ఒసి), తలుపుల మండలం కొవ్వూరు వాండ్లపల్లి (బిసి-బి), కదిరి రూరల్ మొటికుపల్లి(ఒసి), కదిరి రూరల్ బాలప్పగారిపల్లి (ఒసి), ఎన్‌పి కుంట మండలం ఎన్.రెడ్డివారిపల్లి(బిసి-ఎ), జౌకుల(ఒసి), వేపులపల్లి తండా తలుపుల మండలం డిజేబిలిటీలకు కేటాయించినట్లు తెలిపారు.

రాజకీయ రచ్చ



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు అరెస్టుతో రాజకీయ రచ్చ మొదలైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా దీనిచుట్టూ చర్చలు నడుస్తున్నాయి. సామాన్యులు మొదలుకొని విద్యావంతులు, అన్ని వర్గాల ప్రజల్లో ఇదే అంశంపైనే ఎక్కువగా చర్చించుకుంటున్నారు. వైసిపికి మద్దతుగానున్న వారేమో చంద్రబాబు తప్పు చేశారు కాబట్టి జైలుకెళ్లారని సమర్థించుకుంటూ ఉండగా, ప్రతిపక్ష టిడిపి మద్దతుదారులు కక్ష సాధింపు చర్య అన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాజకీయంగానూ ఈ అంశంపైనే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధమూ కొనసాగుతూనే ఉంది. ఇక టిడిపి నాయకులు పెద్దఎత్తున నిరసనలు, వివిధ రూపాల్లో కార్యక్రమాలను ఈ అంశంపైనే ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. నిత్యం ఏదో రూపంలో కార్యక్రమాలను దీనిపై చేపడుతూ వస్తున్నారు. కొవ్వొత్తుల ర్యాలీలు కొన్ని చోట్ల చేస్తే, మరికొన్ని చోట్ల రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. ఇక ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఏకంగా రాయదుర్గంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఇదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. అక్కడా ఇదే అంశంపై రచ్చ నడుస్తోంది. ఈ రచ్చ నడుమే వినాయక చవితి పండుగ జరిగిపోయింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో వచ్చిన పండుగ ఇళ్లలో పెద్దగా జరపలేకపోయినప్పటికీ వీధుల్లో మాత్రం మారుమోగి పోమాయి. ఎన్నికల సంవత్సరం కూడా కావడంతో నాయకుల తోడ్పాటు కూడా కొంత తోడై పెద్దఎత్తున విగ్రహాల ఏర్పాట్లు జరిగాయి. వీటిని మూడు, ఐదు రోజుల వ్యవధిలో నిమజ్జనాలు పూర్తయ్యాయి. ఎక్కడా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకపోయినప్పటికీ డీజేల చప్పుళ్లు, నృత్యాలు హోరెత్తాయి. ఈ సందడిలో నృత్యం చేస్తూ ఒక యువకుడు మృతిచెందిన ఘటన ధర్మవరంలో చోటు చేసుకుంది. గతేడాది ఇదే రకంగా గుత్తి ప్రాంతంలోనూ ఒక యువకుడు చనిపోయాడు. డిజె చప్పుళ్ల ప్రాణాంతకమని వైద్యులు చెబుతున్నా యువత దీన్ని లెక్క చేయకుండా ఏర్పాటు చేస్తున్నారు. దేవుడిపై భక్తి ఎలాగున్నా నిమజ్జన సమయంలో మాత్రం మత్తులో తూగింది. యువతులు సైతం ఈ కార్యక్రమంలో చురగ్గా పాల్గొనడం గమనార్హం. అటు రాజకీయ రచ్చ, ఇటు వినాయక చవితి ఉత్సాహంలో అసలు సమస్యలు మరుగయ్యాయి. వర్షాభావంతో ఇప్పటికే పంటలు పూర్తిగా దెబ్బతిని ఉన్నాయి. సెప్టెంబర్‌లో కొంతపడినప్పటికీ పంటల సాగుకు ఏమంతగా ఉపయోగపడే విధంగా లేవనే వ్యవసాయ శాస్త్రవేత్తలు సైతం చెబుతున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కరువు మండలాలు ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. దీనిపై అధికారులకు వినతిపత్రాలను సైతం అందజేసింది. అయితే ప్రభుత్వం ఇప్పటికీ కరువు మండలాల ప్రకటనపై స్పష్టతనివ్వడం లేదు. ఇంకా వేచి చూసే ధోరణే అనుసరిస్తోంది. అయితే ఇప్పటికే రైతుకు జరగాల్సిన నష్టం జరిగిపోయిందని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. పంట సాగు చేసే సమయం, అదును దాటినందున కరువు మండలాలు ప్రకటించి రైతును ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాని అధికారపార్టీ రాజకీయపరమైన అంశాలపైనే దృష్టి సారిస్తోంది.తప్ప రైతాంగ సమస్యలపై దృష్టి లేదన్న విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. కరువు సహాయక చర్యలపై ఇప్పటి నుంచే దృష్టి సారించకపోతే రాబోయే వేసవి సమయానికి మరింత తీవ్రమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని చెబుతున్నారు.

జగన్ పాలనపై జనంలో తిరుగుబాటు

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

రొద్దం దీక్షలో మాట్లాడుతున్న బికె పార్థసారథి

ప్రజాశక్తి-రొద్దం

జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. పార్థసారథి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. వీరికి జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బారత్నమ్మ, నియోజకవర్గ అధ్యక్షులు చిన్నప్పయ్య, జివిపి నాయుడు, గుట్టూరు వెంకటరాముడు, లీలావతమ్మ, చంద్రమౌళి, మాధవ నాయుడు, అశ్వర్థనారాయణ, వెంకటరామిరెడ్డి, టైలర్ ఆంజనేయులు, నరసింహులు, హరీష్, మురళి, రామచంద్ర, నాగరాజు, గోపాల్, దుర్గప్ప, షణ్ముఖ పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : ఎపిలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం ఒక నియంతపై సమరమేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలో పల్లె మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు రామాంజనేయులు, విజయ్‌కుమార్, మల్‌రెడ్డి, రామకృష్ణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కాలే నాయక్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మయ్య, మహమ్మద్ రఫీ, ప్రవీణ్, శ్రీనివాసులు, యశోదమ్మ, చెన్న కృష్ణమ్మ, ఎల్లమ్మ, నాగమణి పాల్గొన్నారు.

మడకశిర : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ నుంచి వాల్మీకి సర్కిల్ మీదుగా గౌడనహళ్లి, చందకచెర్ల గ్రామం వరకు దాదాపు 15 కి.మీ. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టారు. సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మల్లికార్జున, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, గుండుమల చంద్రప్ప, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, వైబి హల్లి సర్పంచి రామాంజనేయులు, కళ్లుమర్రి సర్పంచి గంగమ్మ నాగరాజు, కోతులగుట్ట ఎంపిటిసి పాండు రంగప్ప, కాంతరాజు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : వైసిపికి ప్రజలు సమాధి కట్టే రోజులు దగ్గరపడ్డాయని కురుబ సంఘం నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలు 11వ రోజుకు చేరుకోగా కురుబ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్టు చేశారని, వైసిపికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

కదిరి టౌన్ : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలో నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆ మండల నాయకులు, కార్యకర్తలు కూర్చుని సిఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కనగానపల్లి : ఎన్ని అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు విడుదలయ్యేంత వరకూ తమ పోరాటం ఆగదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, మండల కన్వీనర్ యాతం పోతలయ్య స్పష్టం చేశారు. మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో సర్పంచి మాధవరాజు అధ్యక్షతన చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు బట్టా సురేష్‌చౌదరి, బోదుల రామాంజి, స్వాతి, రాజ్‌కుమార్, గోపాల్‌నాయక్, మనోహర్‌నా యుడు, చల్లా బాలకృష్ణ, సర్పంచి ఈడిగ రామాంజనేయులు, బంగి మల్లేష్, మహిళా కమిటీ సభ్యులు, రాములమ్మ, స్రవంతి, అరుణమ్మ పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట టిడిపి, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును, జైలుకు పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని ధీమా వ్యకం చేశారు. కార్యక్రమంలో ఎద్దుల రాముడు, ఈశ్వరయ్య, ఎల్‌వి రమణ, హసన్, సిద్దయ్య, వెంకటేశు, మల్లి నాయుడు, రవి పాల్గొన్నారు.

ముదిగుబ్బ : చంద్రబాబుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు మండల పరిధిలోని చిన్నకోట్ల, ఎస్.బ్రాహ్మణపల్లి, పొడరాళ్లపల్లి, బుధనాంపల్లి, కొడవండ్లపల్లి, బండ్లపల్లి, రాఘవపల్లి, మర్తాడు గ్రామాల్లో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ప్రతి ఒక్కరికీ పోస్టుకార్డులు పంపిణీ చేస్తూ ఒకటి రాష్ట్రపతికి, మరొకటి చంద్రబాబు ఉన్న జైలుకు పోస్టు ద్వారా పంపాలని కోరారు.

మడకశిరలో పాదయాత్ర చేపట్టిన గుండుమల, తెలుగుతమ్ముళ్లు, తలుపులలో నిరసన తెలుపుతున్న టిడిపి, సిపిఐ నాయకులు

కోలాహలంగా గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా జరిగింది. పుట్టపర్తి పెద్దబజార్, కర్నాటక నాగేపల్లి, గోకులం, కోవెలగుట్టపల్లి, ఎనుములపల్లి, బ్రాహ్మణపల్లి, ప్రశాంతి గ్రామ్‌లో గణేష్ విగ్రహాలను డప్పు వాయిద్యాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. ముందుగా గణనాథు ని వద్ద ఉంచి వారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన లడ్డూలను వేలం వేశారు. గోకులంలో ఈడిగ ఓబుళప్ప రూ. 20 వేలకు, కోవెలకుంటపల్లి గ్రామంలో నీరుగంటి గణేష్ లడ్డూని రూ. 34,001లకు దక్కించుకున్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

తలుపుల : బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల గురించి తెలుసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ దీప సూచించారు. పౌష్టికాహారం, బాల్య వివాహాలు, బాలికల రక్షణ, తదితర అంశాలపై శనివారం మండల పరిధిలోని కుర్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అంగన్వాడీ కార్యకర్తలు శకుంతల, విజయకుమారి, నిర్మల, విమల, అరుణ, కామాక్షి, పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ఆత్మహత్యకు పాల్పడిన సాంబశివ

బత్తలపల్లి : కుటుంబ కలహాలతో కలత చెంది ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం బత్తలపల్లిలో చోటు చేసు కుంది. పోలీసులు వివరాల మేరకు.. బత్తలపల్లికి చెందిన డేరంగుల సాంబశివ(25) ఆటో తోలు తూ కుటుంబాన్ని పోషిం చుకునేవాడు. రోజూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. వారం రోజుల క్రితం భార్య పుట్టినిల్లయిన కదిరికి వెళ్లిపోయింది. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో శుక్రవారం కదిరికి వెళ్లి మాట్లాడేందుకు ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. చివరికి నాలుగేళ్ల కుమార్తె అక్షరను సైతం చూపించకపోవ డంతో స్వగ్రామం చేరుకున్నాడు. తన సోదరికి ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలిపి తాను ఆత్మ హత్య చేసుకుంటున్న ట్లు తెలిపాడు. అనంతపురం నగరంలో పూల వ్యాపారం చేసుకుంటున్న తల్లిదండ్రులు శని వారం ఇంటికి రాగా సాంబశివ ఫ్యానుకు వేలాడుతూ కన్పించాడన్నారు. సమాచారం అందుకున్న పోలీసు లు అక్క డికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సాంబశివ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కదిరి
O.S. No: 516/2021

Between:
1. పూల వెంకటరమణా రెడ్డి
2. పూల వకుళ -వాదులు

మరియు

1. పూల నాగభూషణ రెడ్డి మరియు
2. మంగళ్‌సింగ్, S/o. అర్జిక్ సింగ్, వయస్సు:60సం॥లు, Ex సర్వీస్ మేన్, అమృత్‌సర్ కలాన్‌పోస్టు, సిర్సాజిల్లా, హర్యానా స్టేట్, ప్రస్తుతం నివాసం నానేప్పనగర్, హిందూపూర్ టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
3. బల్‌జిందర్ సింగ్ S/o. కిర్పాల్ సింగ్, వయస్సు 50సం॥లు, నానేప్పనగర్, రైల్వేస్టేషన్ దగ్గర, హిందూపూర్ టౌన్, శ్రీసత్యసాయి జిల్లా. ...ప్రతివాదులు

2 మరియు 3వ ప్రతివాదులకు సమాను నోటీసు

పై దావాలో వాదులు, 2వ ప్రతివాది మరియు 3వ ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు నందు O.S. 516/2021 గా దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 4-10-2023వ తేది 10:30 గంటలకు వాయిదా వేసివున్నారు. కావున మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 04-10-2023 — గజ్జల గంగిరెడ్డి, పిటీషనర్ తరపు న్యాయవాది

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కదిరి
I.A. 138/2021 in O.S. No: 516/2021

Between:
1. పూల వెంకటరమణా రెడ్డి
2. పూల వకుళ -వాదులు

మరియు

1. పూల నాగభూషణ రెడ్డి మరియు
2. మంగళ్‌సింగ్, S/o. అర్జిక్ సింగ్, వయస్సు:60సం॥లు, Ex సర్వీస్ మేన్, అమృత్‌సర్ కలాన్‌పోస్టు, సిర్సాజిల్లా, హర్యానా స్టేట్, ప్రస్తుతం నివాసం నానేప్పనగర్, హిందూపూర్ టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
3. బల్‌జిందర్ సింగ్ S/o. కిర్పాల్ సింగ్, వయస్సు 50సం॥లు, నానేప్పనగర్, రైల్వేస్టేషన్ దగ్గర, హిందూపూర్ టౌన్, శ్రీసత్యసాయి జిల్లా. ...ప్రతివాదులు

2 మరియు 3 రెస్పాండెంట్స్‌కు నోటీసు

పై కేసులో పిటిషనర్స్ - వాదులు రెస్పాండెంట్స్‌పైన దావా మరియు I.A. 138/2021 దాఖలు చేసివున్నారు. సదరు I.A. 138/2021 in O.S. 516/2021 నందు పై కోర్టువారు 2 మరియు 3 రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 4-10-2023వ తేది 10:30 ని॥లకు వాయిదా వేసివున్నారు. కావున మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 04-10-2023 — గజ్జల గంగిరెడ్డి, పిటీషనర్ తరపు న్యాయవాది

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి
I.A. No: 148/2023 in O.S. No: 55/2012

Between:
1. అంగడికుర్తి వెంకటరమణ
2. అంగడికుర్తి సోమశేఖర -పిటీషనర్స్ -వాదులు

మరియు

అంగడికుర్తి గంగులప్ప మరియు ఇతరులు -రెస్పాండెంట్స్ -ప్రతివాదులు

To,
R33 - కంచర్ల కళావతి W/o. రామక్రిష్ణ సంజీవపల్లి H/o తలమర్ల వాండ్ల పల్లి నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా
R34 - కంచర్ల శివప్రకాష్ S/o. రామక్రిష్ణ సంజీవపల్లి H/o తలమర్ల వాండ్ల పల్లి, నల్లచెరువు మండలం, శ్రీసత్యసాయి జిల్లా
R35 - కంచర్ల రాజేశ్వరి D/o. రామక్రిష్ణ W/o నరేష్, గంగమ్మగారి పల్లి, పెనుమూరు (మండలం) చిత్తూరు (జిల్లా)

రెస్పాండెంట్స్ 33,34 మరియు 35 లకు నోటీసులు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 5-10-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు 5-10-2023వ తేదీన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

స్థలం: కదిరి — ఇట్లు: ఎ. చంద్రశేఖర్ రెడ్డి, B.A., BL.
వాయిదా తేదీ: 5-10-2023 — పిటిషనర్స్ తరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, కదిరి.
O.S. No: 232/2019

Between:-
రాజనాల శివారెడ్డి S/o. రామచంద్రా రెడ్డి, బురుజుపల్లి, H/o. తలుపులగ్రామం, తలుపుల మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ...వాది

మరియు

TM. చిన్న నాగభూషణ ...ప్రతివాది

ప్రతివాదికి దావా నోటీసు

To,
TM. చిన్న నాగభూషణ S/o. వెంకటరమణ, తలుపుల గ్రామం, తలుపుల మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

అను మీపైన వాది అయినటువంటి రాజనాల శివారెడ్డి, తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తము పై వారి కోర్టునందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం 13-10-2023వ తేదీన పై వారి కోర్టునందు వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా కాని, ఉదయం 10:30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 13-10-2023 — ఇట్లు వి.ప్రసాద్ రెడ్డి, B.A., BL.అడ్వకేట్, వాదిపరం వకీలు, కదిరి

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కదిరి
O.S. No: 566/2021

Between:
బుడిగే రంజిత్ ... Plaintiff - వాది

మరియు

1. జి.ఈశ్వరమ్మ W/o. జి.వెంకటరమణ వయస్సు:42సం॥, యర్రగుంట్లపల్లి, H|o గుర్రంబైలు, తనకల్లు మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ప్రస్తుతం కాపురం డోర్ నెం.3-35, ముల్లోలపల్లి, H|o తవళం తనకల్లు మండల, శ్రీసత్యసాయి జిల్లా.
2. మేకల నీలావతమ్మ W/o. శంకరప్ప, వయస్సు:40సం॥, తాతన్న గారిపల్లి, H|o చీకటిమానిపల్లి, తనకల్లు మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ప్రస్తుతము నివాసం డోర్ నెం.3-35, ముల్లోలపల్లి H|o తవళం, తనకల్లు మండలం, శ్రీసత్యసాయి జిల్లా.

....Defendents

పై దావాలో Plaintiff - వాది O.S.566/2021 గా పై కోర్టు నందు దావా దాఖలు చేసినారు. సదరు పై దావాలో మీ హాజరు నిమిత్తం 27-09-2023వ తేదీన వాయిదా వేసినారు. సదరు దావాలో మీరు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలసినదిగా ఆదేశించడం అయినది. అట్లు మీరు హాజరు కాని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 27-09-2023 — ఇట్లు: కె.ఎస్.ప్రభాకర్ రెడ్డి, అడ్వకేట్, కదిరి.

కదిరి, గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి
O.S. No: 174/2023

కోర్టు నోటీసు

ఎం.సుకుమార్ రెడ్డి S/o. పద్మనాభరెడ్డి, వెలిచెలమల, ఎన్.పి.కుంట మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ...వాది

(1) ఎన్.కళావతి
(2) ఎన్.గణేష్ కుమార్ రెడ్డి
(3) ఎన్.సాయిచెన్నారెడ్డి ...ప్రతివాదులు

To,
ఎన్.గణేష్ కుమార్ రెడ్డి, S/o. Late ఎన్.గంగిరెడ్డి, డోర్ నెం.1-1135-16A1, అడపాల వీధి, కదిరి-515 591, శ్రీసత్యసాయి జిల్లా.

పై కేసులో 2వ ప్రతివాది అయిన నీకు తెలియచేయడమేమంటే, పై దావాలో నీహాజరు నిమిత్తము 05/10/2023న పై కోర్టు నందు, వాయిదా ఉన్నది. సదరు తేదీన, నీవు వ్యక్తిగతముగా గానీ, లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరయి, పై దావాలో నీకు అభ్యంతరములున్న యెడల, తెలియపరచవలెను. లేనంతట, నీ పరోక్షమున, సదరు దావాలో కోర్టువారు ఉత్తర్వులు చేయుదురని యిందు మూలముగా తెలియపరచడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

యిట్లు, ఎన్.సత్యనారాయణ గుప్త, B.Sc., BL.అడ్వకేట్, వాదిపరము న్యాయవాది, సెల్: 9440017336

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, కదిరి.
O.S. No: 36/2021

Between:-
1. వేలూరి చంద్రశేఖర్ S/o. వేలూరి చిన్న హనుమంతు
2. వేలూరి చంద్రమోహన్ S/o. వేలూరి చిన్న హనుమంతు D.No7-1383 ముదిగుబ్బ (పోస్ట్) & మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాదులు

And

వి. గోపాల్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

1వ మరియు 4వ ప్రతివాదులకు దావా నోటీసులు

To,
D1. వేలూరి గోపాల్ S/o వేలూరి రామచంద్రయ్య, D.No.30-129 R & B బంగ్లా దగ్గర, ముదిగుబ్బ (విలేజ్) (పోస్ట్) మండలం, శ్రీసత్యసాయి జిల్లా.
D4. వేలూరి సాయి ప్రసాద్ బాబు S/o. లేట్ వేలూరి హనుమంతు D.No.2-128 R & B బంగ్లా దగ్గర, ముదిగుబ్బ (విలేజ్) మండలం, శ్రీసత్యసాయి జిల్లా.

అను ప్రతివాదులైన మీ పైన, వాది అయినటువంటి వేలూరి చంద్రశేఖర్ మరియు వేలూరి చంద్రమోహన్‌లు పై వారి కోర్టునందు ఆస్తుల భాగ పరిష్కార నిమిత్తం, దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై వారి కోర్టు నందు 5-10-2023వ తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై వారి కోర్టునందు ఉదయం 10:30 గం॥కు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల, మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 5-10-2023 — ఇట్లు: వి.ప్రసాద్ రెడ్డి, B.A., BL. అడ్వకేట్, వాదిపరం వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి
O.S. No: 256/2019

Between:
1. మదార్ నాయక్ ప్యారీజాన్
2. పఠాన్ ఫాతిమాబీ .....వాదులు

మరియు

పఠాన్ హనీఫాబీ మరియు ఇతరులు .....ప్రతివాదులు

To,
D3 - పఠాన్ షానవాజ్ S/o. P.మహబూబ్ ఖాన్
D4 - పఠాన్ షబ్బీర్ S/o. P.మహబూబ్ ఖాన్
D5 - పఠాన్ షాకీర్ S/o. P.మహబూబ్‌ఖాన్
D6 - పఠాన్ షాహరాబీ D/o. P.మహబూబ్‌ఖాన్
All are residing at D.No.10-1098-318, నిజాంవలి కాలనీ, గజ్జలరెడ్డిపల్లి, కదిరి.

మూడు నుంచి ఆరవ ప్రతివాదులకు దావా సమన్లు

పై దావాలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 17-10-2023వ తేదీన వాయిదా వేసివున్నారు. కావున మీరు 17-10-2023వ తేదీన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 17-10-2023 — ఇట్లు : ఎ. చంద్రశేఖర్ రెడ్డి, B.A., BL. అడ్వకేట్, కదిరి.